క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కత్తిపూడిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఈఆర్ఓ శ్రీనివాసరావు

శంఖవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని రెవెన్యూ అధికారులకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) ఎ.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని కత్తిపూడిలో పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో వాటర్, మరుగుదొడ్లు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యం, వీఆర్వో శ్రీనివాస్, పచాయతీ కార్యదర్శి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా వినయ్‌ప్రతాప్ బాధ్యతల స్వీకరణ



తొండంగి: ఒంటిమామిడి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా వినయ్‌ప్రతాప్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరావు వీఆర్‌కు వెళ్లారు. గొల్లప్రోలు ఎస్సైగా పని చేస్తున్న వినయ్‌ప్రతాప్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని వినయ్‌ప్రతాప్ తెలిపారు. పోలీసు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎస్ఈబీ దాడుల్లో నలుగురి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని గ్రామాల్లో శనివారం విస్తృతంగా దాడులు నిర్వహించి నలుగురు నిందితులను అరెస్టు చేసినట్టు ప్రత్తిపాడు ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవలో 20 సారాతో పెంకె గాలీబు, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో 15 లీటర్ల సారాతో బోరా నానిబాబు, సిరిపురంలో 15 లీటర్ల సారాతో కోట వెంకన్న, శంఖవరం మండల కేంద్రంలో 25 లీటర్ల సారాతో అంబటి అబ్బాయిలను అరెస్టు చేశామన్నారు. వివిధ గ్రామాల్లో పట్టుబడిన 31 మంది నిందితులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, వారిని ప్రత్తిపాడు, కిర్లంపూడి, శంఖవరం తహసీల్దార్ల వద్ద హాజరు పరిచామన్నారు. ఈ దాడుల్లో కాకినాడ జిల్లా టాస్క్‌ఫోర్స్ వింగ్ సీఐ బి.వెంకటేశ్వరరావు, స్థానిక సెబ్ ఎస్సై బి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

తొండంగి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వైద్యం పరిమితిని రూ.25 లక్షలకు పెంచి పేదలకు ఎంతో మేలు చేశారని వైఎస్సార్ సీపీ నాయకుడు ఆరుమిల్లి ఏసుబాబు చౌదరి అన్నారు. బెండపూడి గ్రామ సచివాలయంలో శనివారం సర్పంచ్ ఏలేటి దుర్గాదేవి, పార్టీనాయకుడు ఏలేటి ధర్మరాజులతో కలిసి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందన్నారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బూసాల గణపతి, ఎంపీటీసీలు మళ్ల సురేష్, గొంతెన నాగేశ్వరరావు, హైస్కూల్ పీఎంసీ చైర్మన్ సోమిశెట్టి చలపతి తదితరులు పాల్గొన్నారు.

తాటాకిల్లు దగ్ధం

రౌతులపూడి: మండలంలోని డి.పైడిపాలలో శనివారం తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామంలోని కాకి శరితకు చెందిన తాటాకు ఇంటి నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దుస్తులు, వంట సామగ్రి, టీవీ ఇతర సామగ్రి కాలిబూదయ్యాయి. స్థానికులు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

జీయ్యన్న మఠంలో అన్నసమారాధన

గండేపల్లి: మండలంలోని తాళ్లూరు జీయ్యన్న మఠంలో శనివారం అన్నసమారాధన నిర్వహించారు. భక్తుల ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించినట్టు జీయర్ శాశ్వత అన్నదాన నిధి కమిటీ సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

9న మండల సమావేశం

తొండంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9న మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ పసపులేటి సతీష్ శనివారం తెలిపారు. ఎంపీపీ దడాల సువర్ణలత అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశంలో 2023–23 సవరణ బడ్జెట్, 2024–25 అంచనా బడ్జెట్‌పై చర్చించి ఆమోదిస్తారన్నారు. అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం
- కిర్లంపూడిలో లబ్ధిదారులకు నూతన పింఛన్ల పంపిణీ



కిర్లంపూడిలో లబ్ధిదారులకు నూతన పింఛన్లు అందజేస్తున్న తోట నరసింహం

కిర్లంపూడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు అధ్యక్షతన శనివారం నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీ తోట నరసింహం ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్ము అంచెలంచెలుగా రూ.3 వేలకు పెంచారన్నారు. మండలంలోని 19 పంచాయతీల్లో అర్హులైన 243 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయన్నారు. మండలంలో ప్రతినెలా 11578 మందికి పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తోట రాంజీ, తోట బాబ్జి, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, సర్పంచులు తోట అయ్యన్న, అడబాల సుబ్బారాయుడు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు బిళ్లకుర్తి నాగమణి, మొల్లేటి సరస్వతి, ఎస్ఎస్ రామ్‌కుమార్, తోట వేణు, ఓలేటి రాజు, పాముల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

జగ్గంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉప సర్పంచ్ బండారు రాజా అధ్యక్షతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒమ్మి రఘురాం ముఖ్య అతిథిగా పాల్గొని 35 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతిఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన మాజీ మంత్రి తోట నరసింహాన్ని ఎన్నికల్లో గెలిపించి జగన్‌కు బహుమతిగా ఇద్దామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గొల్లపల్లి శ్రీను, చిట్టిమాని సత్యనారాయణ, రామకుర్తి జగాలు, ఎస్.గపూర్, కాపారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గంపేటలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



ఏలేశ్వరంలో పింఛన్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జోరుగా పింఛన్ల పంపిణీ

ఏలేశ్వరం: నియోజవర్గవ్యాప్తంగా శనివారం వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం జోరుగా సాగింది. పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచడంతో లబ్ధిదారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. ఏలేశ్వరం మండల పరిధిలో పలు గ్రామాల్లో లబ్ధిదారులకు వైఎస్సార్ సీపీ నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లు సామంతుల హైమావతి, అలమండ చలమయ్య వేర్వేరుగా పింఛన్లు బట్వాడా చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్‌కుమార్, కోరాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం



సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ దళిత నాయకులు

గోకవరం: జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆ పార్టీ దళిత నాయకులు అన్నారు. గోకవరంలో ఆ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్ ఇంటి వద్ద శనివారం దళిత నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరోసారి జగ్గంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, దళిత నాయకులు బిజ్జి రాజు, మందపాటి సతీష్‌కుమార్, మచ్చా జయమ్మ, మచ్చా మురళీ, గోలి చిన్ని, మందపాటి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.,

పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలి

గోకవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ యువ నేత తోట రాంజీ అన్నారు. మండలంలోని మల్లవరంలో పార్టీ నాయకులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. వచ్చే ఎన్నికల్ల జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకుడు సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జి గుల్లా ఏడుకొండలు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపీపీ గోకాడ చిట్టిబాబు, సమ్మిటి నాని, పల్లెల పెంటయ్య, బత్తుల శ్రీను, నరాల శెట్టి నరసయ్య, తోలేటి రాంప్రసాద్, కొల్లాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ యువ నేత తోట రాంజీ

ఇంటర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా

- మంత్రి దాడిశెట్టి రాజా

తుని: మండలంలోని లోవకొత్తూరు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియెట్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరం క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం దళిత ప్రగతి ఐక్య సంఘం ప్రతినిధి ఎం.ఆదినారాయణ మంత్రి రాజాను కలిసి వినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాలలో పదో తరగతి వరకూ మాత్రమే ఉందని, విద్యార్థులు ఇంటర్ చదవడానికి వేరే ప్రాంతానికి వెళ్లాల్సి వస్తోందన్నారు. గత మూడేళ్లుగా ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారని మంత్రి రాజాకు వివరించారు. దీనిపై మంత్రి రాజా స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నిరుపేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ



ప్రత్తిపాడులో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి దంపతులు

ప్రత్తిపాడు: సంక్రాంతిని పురస్కరించుకుని ప్రత్తిపాడులో నిరుపేద విద్యార్థులకు సదా మీ సేవలో (ఎస్ఎంఎస్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లు, రడీమెడ్ దుస్తులు, వారి తల్లులకు చీరలను పంపిణీ చేశారు. స్థానిక శ్రీషిర్డీసాయి జ్యూయలరీస్ అధినేత పడాల శ్రీనివాసరెడ్డి తన సొంత నిధులతో వీటిని సమకూర్చారు. శనివారం ప్రత్తిపాడు బజారు వీధి రామాలయ ఆవరణలో పడాల శ్రీనివాసరెడ్డి, గీతావాణీ దంపతుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం పేదలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి బి.కామరాజు, మండల టైలర్ల యూనియన్ ప్రతినిధులు సలాది కృష్ణ, ఏలూరి వెంకటరమణ, ఎస్ఎంఎస్ సభ్యులు జి.సత్యానందం, భేరి రాంబాబు, ఎస్‌వీ సోమేశ్వరరావు, జె.జగదీశ్వరి, శిరసాల లక్ష్మి పాల్గొన్నారు.

అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు



వల్లూరులో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

- రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- వల్లూరులో గడపగడపకూ మన ప్రభుత్వం

తుని రూరల్: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమ ఫలాలు అందించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని వల్లూరులో శనివారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ ఇచ్చిన మాటప్రకారం దశలవారీగా పింఛన్ రూ.3 వేలకు పెంచిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పుష్కర కాలువ ద్వారా పంచాయతీ పరిధిలో సాగు భూములకు నీరు అందించామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్ర విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు తాతారావు, మాజీ వైస్ ఎంపీపీ కుర్ర సీతారామస్వామి, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రేలంగి రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం


- మంత్రి దాడిశెట్టి రాజా



వల్లూరులో ఓహెచ్ఆర్ ట్యాంకును ప్రారంభిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

తుని రూరల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని వల్లూరులో శనివారం రూ.75 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంకు, వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. వెల్‌నెస్ సెంటర్, ఆర్‌బీకే నిర్మాణానికి అవసరమైన 10 సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన కోలా చంటబ్బాయి, ఆయన కుమారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ 2019కి ముందు గ్రామంలో తాగునీటికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు వాటర్ ట్యాంకులు నిర్మించామన్నారు. ఇంటింటికీ ఉచితంగా తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. అనారోగ్యం వస్తే పట్టణాలకు వెళ్లేనవసరం లేకుండా ఉన్న ఊరులోనే వైద్య సేవలు అందించేందుకు వైఎస్సార్ క్లీనిక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఆస్పత్రిలో వైద్యసిబ్బందిని సైతం నియమించామన్నారు. తమ ప్రభుత్వంలో గ్రామానికి వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ద్వారా రూ.27.22 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. ఏఎంసీ చైర్మన్ మాకినీడి బాబు, డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు, ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, జేసీఎస్ ఇన్‌చార్జ్ సకురు నాగేంద్ర నెహ్రూ, సర్పంచ్ కుర్ర విజయలక్ష్మి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పోతల రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలు



కృష్ణునిపాలెంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థినులు

గోకవరం: మండలంలోని కృష్ణునిపాలెం, తంటికొండ గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సచివాలయాల వద్ద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అధికారులతో భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రతిఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీజేపీ మండలాధ్యక్షుడు సత్తి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్నదొర, సర్పంచులు రౌతు ఆదిలక్ష్మి, బద్దిరెడ్డి సత్యనారాయణమ్మ, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, ఈఓపీఆర్‌డీ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోండి

రౌతులపూడి: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ సూచించారు. మండలంలోని గుమ్మరేగుల్లో శనివారం ఎంపీడీఓ ఎం.గోవింద్ ఆధ్వర్యంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు భరోసా కల్పించేందుకు కేంద్రం ప్రధానమంత్రి ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జన్‌ధన్ యోజన వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఆయా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, ఎంఈఓ గాడి కొండబాబు, ఏఈఓ సీహెచ్ గోపీనాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానకీలక్ష్మి, వైఎస్సార్ క్రాంతిపథం సీసీ సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. మండలంలోని ముక్కొల్లులో శనివారం వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ టీ.జోసెఫ్, ఈఓపీఆర్డీ ఇ.మార్కొండేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఏలేశ్వరం: పట్టణంలో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రాజమహేంద్రవరం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రూ.94 వేలు విలువ చేసే సుమారు 2 వేల కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఎం.రవితేజపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎ.సురేష్‌బాబు మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని ఎవరైనా కొనుగోలు చేసినా.. అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అధికారులు నాగ వెంకటరాజు, జగన్నాథరెడ్డి, సాయి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.